# సుందరం

ప్రతలేచి, అలా బయటకు వచ్చాను, ఎందు
కైనా మంచిదని ఓసారి మార్గదర్శకానికి దర్శనమిద్దామన్నట్లు. మార్గదర్శకుడు కన్పించలేదు కాని, మారిమాత్రం ప్రత్యక్షమయ్యాడు, మరో నూతనవ్యక్తితో. వస్తూనే "ఇతను సుందరం...జిల్లాబోర్డు ఆఫీసులో గుమాస్తా" అంటూ ఆ వ్యక్తిని పరిచయం చేసి "వస్తా, పది నిముషాలలో" అని వెళ్ళిపోయాడు.

సుందరానికి కుర్చీ చూపించాను.

"నా పేరు కేవలం సుందరమే కాదు...వె. సుందరశేఖరరావు. బి. ఎస్ సి...సౌలభ్యానికి సుందరం అని మిత్రులంతా పిలుస్తారు" అంటూ కుర్చీలో కూర్చొని 'మిమ్మల్ని గురించి మారి చెప్పాడు, మంచి రచయితలని' అన్నాడు.

"ఆ పిచ్చోడేంది" అన్నాను.

"అ, అ, అ...అలా అనకండి. నాకు చెప్పకపోయినా నాకు తెలియదూ,...కాకపోతే పరిచయం మాత్రం యింతవరకు లేదు...అది ఈనాటి నుంచి లభ్యమైంది— ఒక్క విషయం మీకు ప్రత్యేకంగా చెప్పాలని చాల కుతూహలంగా వుంది, వింటారా... మీ రచనల్లో అమోఘమైన కల్పనాశక్తి, శిల్పం వున్నవనే సంగతి మీరు గుర్తించారో, లేదో చెప్పదలుచుకున్నాను. ఈ విషయం కొందరు మిత్రులు, ఈ ఆంధ్రదేశపు రచయితలకందరికి, లేక విమర్శకులకందరికి మనవాటికి తెలని కొక్క వక్కాణించగలను. ఆ మాటకొస్తే, యావత్ భారతదేశము రచయితల్లోనే మీరు, తలమానికమంటే నాకు చేసుగా చెప్పుకొంటాను.

కాని వాస్తవికత దృష్టిలో మీ రచనలు ఎంతవరకు నిలుస్తాయి అనేదే జటిల సమస్య. వాస్తవికత అంటే జ్ఞాపకానికొచ్చింది 'వాస్తవికత' అనే పదం, ఒకప్పుడు లండన్ మహానగరపు పెద్ద పెద్ద ఉపన్యాసకుల నోళ్ళలో, నెలలతరబడి నానిపోయింది చివరకువారంతా యేం చేశారో తెలుసా, 'జీవితం – వాస్తవికత' అనే కిన్లే మీద, ఓ ఉద్గ్రంథాన్ని తయారుచేసి ప్రజానీకం మీద విసిరి వేశారు. ఆ గ్రంథం ప్రాముఖ్యత అంతా యింతా గాదు......యెంతంటే, ఒక్క అమెరికా దేశంలోనే, 160 లక్షల డాలర్లు సంపాదించింది. ఆ మాటకొస్తే అమెరికా దేశం మహా భాగ్యవంతమైన దేశమనుకోండి – నా మొహం భాగ్యంలేంది, .........భాగ్యం మనల్ని పోషిస్తుంది టండీ! కీర్తి ప్రతిష్ఠలు

## గంధం యాజ్ఞవల్క్యశర్మ

కావాలిగాని ......కీర్తి అంటే జ్ఞాపకానికొచ్చింది ... మన ప్రధానిగారి కీర్తి. ప్రపంచపు నలుమూలలు వ్యాపించి ...... యింకా ...త్రిలోకం"......

ఇలా అనర్గళంగా సుందరం చెప్తూనే వున్నాడు ; మారి వస్తానని చెప్పిన, 10 నిమిషాలు గడిచిపోయి, రెండుగంటలు అయింది – కాని సుందరం సిగరెట్ మీద సిగరెట్ వెలిగించి తన ప్రసంగాన్ని కొనసాగిస్తూనే వున్నాడు. నాకుంత నమ్మట్లు తూగొడుతూ వున్నాను.

సుందరం మరో సిగరెట్టు వెలిగించి మొదలెట్టాడు. '— చూడండి ఇతర పుస్తకం కొత్తం ఖరీదు కష్టించి చెమటోడ్చి పూర్తిగంచేస్తే, చివరికి యెందుకూ చాలని 80 రూపాయలు .... మనదేశంలో జీవిత ప్రమాణం నానాటికీ యెలా విషమిస్తోందో తెలుసునా...యెంత బాధపడ్డామన్నా ...అసలు పొగాకు ఉత్పత్తిని గురించి మన ప్రధాని మొదటిసారి ప్రచారం ప్రారంభించారు...ఆ తర్వాతనే, తదితరులు ఆయనను కాపీకొట్టి ఆ నినాదాన్ని లంకించుకొన్నారు. కాపీలు కొట్టడం పిల్లలకు బాగా అలవాటయిపోయి, విద్యాప్రమాణం నానాటికీ దిగజారిపోతోంది, అని యీమధ్య ఓ పెద్దాయన.. యెవరితోనే...యెందుకో, చెప్పాడో."

మరో సిగరెట్ వెలిగించి సుందరం తన ధోరణి సాగిస్తూనే వున్నాడు. టైము, 9-30 దాటిపోయింది...10.30 దాటింది, సుందరంమాత్రం తన్మయత్వంలో చెప్తూనే వున్నాడు. 10 నిమిషాలలో వస్తానన్న మారి, 10-30 గంటలకూ వస్తే లేదు. ఆనాటికి ఆఫీసుకు తిలోదకాలు వదిలివేశాను.

సుందరం మరో పట్టుపట్టాడు...వివిధ విషయాలమీద వాడినమాట వాడకుండా నానార్థభరితంగా మాట్లాడుతున్నాడు... చెమట కారిపోతున్నా గమనించటంలేదు.

కాలం కరిగిపోతోంది. కడుపులో ఆత్మారాముడు చాల గడబిడ చేస్తున్నాడు. గడియారం ఒంటిగంట చూపించింది... చివరకు సాహసించి 'మీకు ఆఫీసులేదా' అని ప్రశ్నించాను.

ఆ మాట సముద్రపుహోరులో అణగిపోయిన, సెలయేటిగలగల ధ్వనిలా మాయమైపోయింది, సుందరం గోష్ఠిలో.

—ఆత్మహత్యలమీద చాలకాలం పరిశోధనలు జరిపి, ఆత్మహత్యలు చేసికొనేవారు కేవలం నరాల బలహీనతవలననే, అలాంటి నీచాతినీచమైన కార్యాలకు పాల్పడతారని అందుకే నరాల బలహీనతకు యింగ్లీషు మందులకన్నా ఆయుర్వేదమే శ్రేష్ఠంగా పనిచేస్తుందనిన్ని ఆయుర్వేదంతో అందచేసినచెయి ఫలానావారనీ...ఇలా మరో గంట తన ఉపన్యాసాన్ని, శిలావిగ్రహంలా అచేతనంగా 'ఊ', పుడిగి కూర్చున్న నాపై ప్రసారం చేసి...'సిగరెట్లు అయిపోయాయి వస్తానండీ' అంటూ సుందరం బయటకు నడిచాడు. అప్పటికి 2 గం


కలవరపడు స్త్రీలకు

"కుమారి" మాత్రలు మరువకండి. మీ ఆరోగ్యం రక్షించును. ధరలు (సాదా) రు. 3/- (స్పెషల్) రు. 5/- (ఎక్స్ట్రా స్పెషల్) 8/- పోస్టేజి ప్యాకింగు ప్రత్యేకం.

Available also from all Chemists of Madras City.

P. DEVEE & CO. (A.P.) Calcutta-40

లయింది—పండ్లు తోముకొన్నాను.

సాయంత్రమే 'నూరో' కన్పించాడు. 'ఏరా బాబూ...అలాంటి ఘటాన్ని నాకు తగిలించావేరా?' అన్నాను.

"ఏంచెయ్యనురా నాకర్మ కాలి, సుందరం, మూడునెలల క్రితం పరిచయ మయ్యాడు. అంతే ఆనాటినుండి, నాకిప్పటివరకు, రెండు డజనుల వార్నింగు లొచ్చాయి. ఆఫీసులో సరిగా పనిచేయటం లేదని. అడపాతడపా యింట్లో శ్రీమతీ చివాట్లు వేస్తోంది—అందుకే, నీకు తగిలించాను—" అన్నాడు. ఆనాటినుండి సుందరం నాకు తప్పిపోకుండా, ప్రొద్దున, సాయంత్రం, రాత్రి కలుసుకొంటూనే వున్నాడు. నోటి కొచ్చినట్లు ప్రతివిషయంమీద, నానుండి, యెలాంటి సమాధానం లేకపోయినా మాట్లాడుతూనే వున్నాడు. క్రొత్తలో మంచి మర్యాద అన్నట్లు వూరుకోవలసి వచ్చేది. తర్వాత, తర్వాత కొద్దిగా విసుగు, అయిష్టత, చూపించేవాణ్ణి – సుందరం మరికొంత వుత్సాహం చూపించటం మొదలెట్టాడు. సుందరాన్ని తప్పించుకోటం నాచేత కాని పనిగా తయారయింది. నేను నిద్రలేవక పూర్వమే వచ్చేవాడు...స్నానంచేస్తున్నా, భోజనం చేస్తున్నా ఏవో చెపుతూనే వుండేవాడు...

చివరకు సుందరం నాకొక సమస్య అయిపోయాడు.

సుందరాన్ని తప్పించుకోవాలని ప్రయత్నం చేశాను. రాత్రి వంటయింటిలో పండుకొని లేనని చెప్పించాను అమ్మచేత.

—'అలాగా అర్థరాత్రికి అర్ధరాత్రికి వూరికెళ్లాడా? పిన్నిగారూ! అసలే, అమావాస్య చీకటి, యెలాపోనిచ్చారండీ ...అయినా, ట్రెయిన్‌లోగా ఫరవాలేదు... ఏం పరవాలేదులెండి, యీమధ్య రైళ్ళు మహాదారుణంగా పడిపోతున్నాయి. ఇది యెవరితప్పని అంటాం చెప్పండి...ఎవరిదీ కాదు...వచ్చినవాళ్ల కర్మ. కర్మంటే చెపుతా పిన్నిగారు, మనది కర్మభూమి అని శ్రీకృష్ణభగవానులు, అర్జునితో గీతలో అన్నాడు—అర్జునుడంటే సామాన్యుడా? మహారథి...కాని, కర్మయోగాన్నిగురించి విని, తనో నిమిత్తమాత్రుణ్ణి అని గ్రహించగలాడు...' అంటూ అమ్మదగ్గర 12 గంటలవరకు వుపన్యసించి వెళ్ళిపోయాడు—ఆనాడు వంటయింటిలో మ్రగ్గిపోయాను. అమ్మ 12 గంటలకు పొయ్యి యెక్కించింది యెసరు—

సుందరం పరిచయమైన మూడు నెలల్లో మామూడు రోజులైనా టైముకు ఆఫీసుకు అనేదే అనుమానం.

గట్టిగా ఆలోచించాను. ఓ పదిరోజులపాటు ఎక్కడికన్నా వెళ్ళిపోతే సుందరం మరెవ్వరితోనైనా పరిచయ మేర్పరచుకొంటాడు' అనిపించింది.



ప్రేమైక మూర్తులం

చిత్రం: వీరిశెట్టి అచ్యుతరావు.

రాజమండ్రి వెళ్ళిపోయాను.

* * *

రాజమండ్రిలో పదిరోజులు ప్రశాంతంగా గడచిపోయాయి. మళ్లీ గుంటూరంటే భయంవేసింది. కాని తప్పందికాదు గుంటూరు.

గుంటూరు వచ్చాక రెండు నెలలు సుందరం కన్పించలేదు. నాకాశ్చర్యమేసింది.

ఒకనాడు తొందర పనిమీద బ్రాడీపేట వెళ్ళుతున్నాండగా సుందరం కన్పించాడు వాళ్లింటి ముందర. రమ్మని ఆహ్వానించాడు. తెలిసి తెలిసి పెద్దపులి గుహలోనికి వెళ్లేవాడిలా వెళ్ళాను. సుందరం కాఫీ ఇచ్చి, అతిక్లుప్తంగా మాట్లాడి అడిగిందే తడవుగా వెళ్ళమని అనుమతి యిచ్చాడు. "మంచి బాలుడు రాము" అనే పద్ధతిలో కన్పించిన సుందరాన్ని చూచేసరికి నాకు ముచ్చటేసింది. గేటువరకు సాగనంపటానికి వచ్చినపుడు ఉండబట్టలేక 'ఏం సుందరం! మితభాషివి అయ్యావు?' అన్నాను.

"నాకీమధ్య పెళ్ళి అయింది. మా ఆవిడ కాపరానికొచ్చింది..." అంటూ వంగిగా వెక్కచచ్చి మాట్లాడుతున్న సుందరం 'ఎక్కడికి?' అనే ప్రశ్నలాంటి భీకర, భీభత్స ధ్వనితో గిరున వెనక్కి తిరిగి గృహప్రవేశం జరిపాడు.

"లోకాస్సమస్తా—స్సుఖినోభవంతు—" అనే వాక్యాలు నా నోటినుండి అప్రయత్నంగా వెలువడ్డాయి. ★

